

www.vibharenews.com

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 23-12-2022 సంపుటి : 04 సంచిక : 108 పేజీలు : 4 వెల : రూ 3-00

# రుషికొండ తవ్వకాలపై ఐదుగురు కేంద్ర అధికారులతో కమిటీ: హైకోర్టు ఆదేశం




అమరావతి: విశాఖలోని రుషికొండపై అనుమతులకు మించి తవ్వకాలు జరుపుతున్నారని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. కొండపై తవ్వకాలు, నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ వేయాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖను హైకోర్టు ఆదేశించింది.జనవరి 31లోపు తవ్వకాలు, నిర్మాణాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను తమకు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఐదుగురు కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన వారినే నియమించాలని స్పష్టం చేసింది. రాష్ట్రానికి చెందిన అధికారులను కమిటీ నుంచి తొలగించాలని సూచించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.విశాఖ జిల్లా రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్నారని విశాఖ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, జనసేన నేత మూర్తి యాదవ్ పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై విచారించిన ధర్మాసనం క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీని నియమించాలని ఆదేశించింది. అయితే, ఆ కమిటీలో ముగ్గురు రాష్ట్రానికి చెందిన అధికారులు ఉండటంపై పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. తాజాగా పిల్‌పై విచారించి నూతన కమిటీని నియమించాలని న్యాయస్థానం ఆదేశించింది.

## కోడి పందాలపై ఆంక్షలు

ఏలూరు, డిసెంబర్ 22, (న్యూస్ పల్స్)లుగు వారి అతి పెద్ద పండగ సంక్రాంతి. ముఖ్యంగా కోస్తాంధ్రా, రాయసీమ ప్రాంతాల్లో సంక్రాంతి పండగను ఘనంగా నాలుగు రోజుల పాటు జరుపుకుంటారు. గోదావరి జిల్లాలో సంక్రాంతి పండగ అంటే ముంగిట ముగ్గులు, హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, కొత్త అల్లుళ్ల సందడి, పిండివంటలు, కోడి పందాలు గుర్తుకొస్తాయి. ఇప్పటికే గోదావరి జిలాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. కోడి పందాల కోసం పందెం రాయుళ్లు రంగంలోకి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సంక్రాంతి కోడిపందాలపై ఆంక్షలను విధించారు జిల్లా కలెక్టర్ ప్రశాంతి. అంతేకాదు సంక్రాంతి పండగక్కి కోడిపందాలు ఆపాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు జారీ చేశారు.డివిజన్, మండల, గ్రామస్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే గత ఏడాది కోడిపందాలకు స్థలాలు ఇచ్చిన యజమానులకు ముందస్తు నోటీసులు జారీ చేశారు అధికారులు. సంక్రాంతి పండగ దినాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని కలెక్టర్ ప్రశాంతి అధికారులకు సూచనలు చేశా

# 'గతంతో పోలిస్తే త్వరితగతిన స.హ చట్టం కేసుల పరిష్కారం'

**రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ: సమాచార హక్కు చట్టం కింద దాఖలయ్యే కేసులను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు పీఎంవో కార్యాలయం సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వంలోని కేంద్ర ఇన్ఫర్మేషన్ కమిషన్, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్లతోపాటు ఇన్ఫర్మేషన్ అధికారులు, అప్పిలేట్ అథారిటీలో సభ్యుల సంఖ్య పెరగనందున కేసుల పరిష్కారంలో విపరీతమైన జాప్యంతోపాటు పెండింగ్ కేసుల జాబితా పెరిగిపోతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏంటని గురువారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి మౌఖికంగా జవాబిచ్చారు.కేసుల పరిష్కారంలో జాప్యం లేదని ఆయన చెప్పుకొచ్చారు. ఇన్ఫర్మేషన్ కమిషన్లలో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేస్తూ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఆర్టీఐ ఫైలింగ్ ప్రక్రియను సరళతరం చేసే ప్రయత్నం జరిగింది. తొలి అపీల్, మలి అపీల్, మడో అపీల్‌కు కాలవ్యవధిని నిర్ణయించాం. సమాచార హక్కు చట్టం కింద 24 వేల మంది ప్రభుత్వ అధికారులు పని చేస్తున్నారని మంత్రి తెలిపారు. గతంలో మాదిరి కాకుండా వార్షిక రిటర్న్ ఫైలింగ్ 92 శాతం దాటింది. గడచిన ఎనిమిదేళ్ల గణాంకాలను పరిశీలిస్తే కేసులు త్వరితగతిన పరిష్కారం అవుతున్నట్లు రుజువు చేస్తున్నాయని చెప్పారు.

## కొవిడ్ కలవరం.. నేడు మోదీ కీలక భేటీ

దిల్లీ: చైనా సహా పలు దేశాల్లో మళ్లీ కరోనా మహమ్మారి విజృంభిస్తుండటంతో భారత్‌లోనూ ఆందోళన మొదలైంది. దీంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం..ఇప్పటికే రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా రంగంలోకి దిగారు. దేశంలో కొవిడ్ తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ (ఓనీటతి) గురువారం మధ్యాహ్నం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ సహా ఇతర ఉన్నతాధికారులు దీనిలో పాల్గొననున్నారు.



దేశంలో కొవిడ్ (అనీలతిట) పరిస్థితులపై కేంద్ర ఆరోగ్య మంత్రి మాండవీయ బుధవారం సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. కొవిడ్ పూర్తిగా అంతరించిపోలేదని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఈ సందర్భంగా సూచించింది. కొత్త వేరియంట్లు వస్తుండడం, పండుగలు సమీపిస్తుండడంతో కేసులపై ఓ కన్నేసి ఉంచాలని అధికారులను ఆదేశించింది. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని ప్రజలను సూచించింది. చైనా సహా కరోనా కేసులు అధికంగా ఉన్న దేశాల నుంచి వచ్చే అంతర్జాతీయ ప్రయాణికులకు ఎయిర్‌పోర్టుల్లోనే పరీక్షలు నిర్వహించాలని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.చైనాలో కరోనా మళ్లీ విశ్వరూపం చూపుతున్న బీఎఫ్.7 (ఃఈ.7 ) రకానికి చెందిన ఒమిక్రాన్ (ాఎతిఇ-తీనీని) వైరస్ భారత్‌లోనూ వెలుగు చూసింది. దేశంలో ఈ రకానికి చెందిన కేసులు నాలుగు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం అప్రమత్తమైంది. అయితే ప్రస్తుతానికి దేశంలో కరోనా వ్యాప్తి అదుపులోనే ఉన్నప్పటికీ.. కొత్త వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.గత 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 185 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ గణాంకాలు వెల్లడించాయి.

# చంద్రబాబు తెలంగాణ యాత్రలు.. సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు

అమరావతి: ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికలు వస్తున్నాయనే చంద్రబాబు తెలంగాణ యాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు."చంద్రబాబుకు ఏ విషయంపై కూడా క్లారిటీ లేదు. బాబు రెండు కళ్ల సిద్ధాంతాన్ని ప్రజలు నమ్మలేదు. బీజేపీకి దగ్గరవడానికి చంద్రబాబు తాపత్రయం"అంటూ సజ్జల మండిపడ్డారు. ప్రభుత్వంపై కావాలనే ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం. సంబంధం లేని అంశాలను ముడిపెట్టి అవాస్తవాలు చెబుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. చదువుల్లో డిజిటల్ విప్లవానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. పల్నాడులో వైఎస్సార్‌సీపీ బలంగా ఉంది. దాడులు వారే చేసి మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.



# చైనా పరిస్థితి ఒక హెచ్చరిక..

**కరోనాపై లోక్‌సభలో ఆరోగ్య మంత్రి కీలక ప్రకటన**



ఢిల్లీ: కరోనా పరిస్థితిపై లోక్ సభలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మాన్సుక్ మాండవియా కీలక ప్రకటన చేశారు. పొరుగు దేశం చైనాలో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న వేరియెంట్, మరణాలపైనా ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గురువారం ఆయన లోక్‌సభలో ప్రసంగించారు. పొరుగు దేశం చైనాలో కేసుల పెరుగుదల.. ప్రపంచానికి ఒక హెచ్చరికలాంటిది. అక్కడి కేసుల పెరుగుదల, మరణాలను చూస్తున్నాం. పరిస్థితి ముందు ముందు మరింత ఘోరంగా అక్కడ మారే అవకాశాలు ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. అందుకే మన దగ్గర రద్దీ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ మాస్క్ కచ్చితంగా మాస్క్ వాడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆయన కోరారు. ముఖ్యంగా కొత్త కరోనా వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని రాష్ట్రాలు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలని, కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదని ఆయన పేర్కొన్నారు.గత కొన్నిరోజులుగా ప్రపంచంలో చాలా దేశాల్లో కేసులు పెరిగిపోతున్నాయి. కానీ, భారత్‌లో మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదు. కాబట్టి, ఈ సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చైనాలో కరోనా కేసులు, మరణాలు పెరగుతుండడం చూస్తున్నట్లు తెలిపారు.మహమ్మారి పరిస్థితిని అదుపు చేసేందుకు ఆరోగ్య శాఖ అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉందని, గతంలో రాష్ట్రాలకు ఆర్థికంగానూ సహకరించిందని ఆయన గుర్తు చేశారు. దేశంలో 220 కోట్ల వ్యాక్సిన్ షాట్స్ అందించినట్లు ఆయన ప్రకటించారు. పండుగలు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో.. కొవిడ్ జాగ్రత్తలు పాటించేలా చూడాలని, ప్రికాషనరీ డోసులు విషయంలో తగిన సూచనలు పాటించాలని కోరారు. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు వచ్చే ప్రయాణీకులలో ఖీ-ఖఅఖీ టెస్టులు ప్రారంభించినట్లు, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మాన్సుక్ మాండవియా స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా వైరస్‌కు సంబంధించిన పరిణామాలను భారత్ గమనిస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు.

# చైనాలో కోవిడ్ పరిస్థితిపై డబ్ల్యూహెచ్‌వో ఆందోళన




జెనీవా: చైనాలో అనూహ్య రీతిలో పెరుగుతున్న కరోనా కేసుల పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. అవసరమైన వారికి త్వరగా ఆ దేశం వ్యాక్సిన్ ఇవ్వాలని డబ్ల్యూహెచ్‌వో కోరింది. చైనాలో తీవ్రమైన కరోనా కేసులు నమోదు కావడం ఆందోళనకరమే అని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ అథనమ్ గెబ్రియాసిస్ తెలిపారు. అయితే ఏ స్థాయిలో వ్యాధి తీవ్రత ఉన్నదో ఆ దేశం వెల్లడించాలని టెడ్రోస్ కోరారు. హాస్పిటళ్లలో జరుగుతున్న అడ్మిషన్లు, ఇంటెన్సివ్ కేర్ అవసరాల గురించి డ్రాగన్ దేశం వెల్లడించాలని ఆయన తెలిపారు.వ్యాక్సిన్ ప్రక్రియపై ఫోకస్ చేసే రీతిలో చైనాకు మద్దతు ఇస్తున్నట్లు టెడ్రోస్ చెప్పారు. ఆ దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. దాదాపు 2020 నుంచి జీరో కోవిడ్ పాలసీలో భాగంగా కఠిన ఆరోగ్య ఆంక్షలను చైనా అమలు చేస్తోంది. కానీ ఇటీవల నిరసనలు వెల్లువెత్తడంతో ఆ ఆంక్షలను ఎత్తివేసిన విషయం తెలిసిందే.

# ఒకరి కంటే ఎక్కువ మందితో లైంగిక సంబంధాలు కొనసాగిస్తున్నారా?

**మహిళా పోలీసులతో కలిసి వలంటీర్లు ప్రజలకు అభ్యంతకర ప్రశ్నలు**

**ఇదేనా బయోమెట్రిక్ సేకరణ విధానం...**

అమరావతి డిసెంబర్ 22 ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. వలంటీర్ల ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజల ఇళ్లకే చేరుస్తున్నామని వైసీపీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. మరోవైపు వలంటీర్లను వాడుకుని వైసీపీ ప్రభుత్వం ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతోందని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదులు చేశాయి. ఈ నేపథ్యంలో వలంటీర్లను ఎన్నికల విధులకు వాడొద్దని ఎన్నికల సంఘం వైసీపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.అయినప్పటికి రాష్ట్రంలో ఉన్న 2.67 లక్షల మంది గ్రామ వార్డు వలంటీర్లను ఉపయోగించుకుని ప్రజల నుంచి అన్ని వివరాలను జగన్ ప్రభుత్వం సేకరిస్తుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. వలంటీర్లు వివిధ పథకాల కోసం లబ్ధిదారుల బయోమెట్రిక్ సేకరిస్తున్నారని.. దీని ద్వారా ప్రజల సమస్త సమాచారం ప్రభుత్వం వద్ద నిక్షిప్తమై ఉంటుందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.తాజాగా ఏపీ ప్రభుత్వం 12 అంశాలపై వలంటీర్లతో ఏపీ ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. ఈ క్రమంలో వలంటీర్లు అడుగుతున్న ప్రశ్నలు ప్రజలను ఇబ్బందిపెట్టేలా ఉన్నాయని ప్రధాన మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రజల నుంచి వివాహేతర సంబంధాలున్నాయా? ఒకరి కంటే ఎక్కువ మందితో లైంగిక సంబంధాలు కొనసాగిస్తున్నారా? ఒకటి కంటే ఎక్కువ వివాహాలు చేసుకున్నారా? వీటికి సంబంధించి ఏమైనా కేసులు దాఖలయ్యాయా? అని వలంటీర్లు ప్రజల నుంచి అభ్యంతర ప్రశ్నలు వేసి సమాధానాలు రాబడుతున్నట్టు ప్రధాన మీడియా తన కథనాల్లో పేర్కొంది.గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న మహిళా పోలీసులతో కలిసి వలంటీర్లు ప్రజల నుంచి ఇలాంటి అభ్యంతకర ప్రశ్నలు అడుగుతున్నట్టు సమాచారం. అలాగే అంతకుముందు పాత కేసులు ఏమైనా ఉన్నాయా? వాటి విచారణ ఎంత వరకు వచ్చింది? ఎవరైనా జైలుపాలయ్యారా? వంటి ప్రశ్నలు అడుగుతున్నట్టు చెబుతున్నారు.మహిళా పోలీసులు వలంటీర్లతో కలిసి తమ పరిధిలోని అన్ని ఇళ్లకు వెళ్లి ఈ వివరాలు రాబడుతున్నారు. దీంతో ప్రభుత్వ పథకాలు అందించాల్సిన వాళ్లకి ఈ వివరాలు ఎందుకని ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయని సమాచారం.ఇవేకాకుండా ఆ ఇళ్లల్లోని వ్యక్తులకు సంబంధించి ఆస్తి సరిహద్దు వివాదాలు గృహహింస కేసులు మద్యపాన సేవనం ఈవ్టీజింగ్ బహిరంగ మద్యపానం కుల మత రాజకీయ విరోధాలకు సంబంధించిన కేసుల వివరాలూ సేకరిస్తున్నారు. ఇలా మొత్తం 12 రకాల అంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబడుతున్నారని చెబుతున్నారు.ఇలా ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని నిర్దేశిత నమూనాలో రూపొందించి రోజూ సాయంత్రం 7 గంటలకు సమీపంలోని పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి (ఎస్హెచ్వో)కి అందజేస్తున్నారని తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని అంటున్నారు.ఈ వ్యవహారంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థులు ప్రతిపక్ష పార్టీల సానుభూతిపరులు తమకు గిట్టనివారిని వేధించేందుకు కేసుల్లో ఇరికించేందుకే ప్రజలకు సంబంధించిన అత్యంత సున్నితమైన వ్యక్తిగతమైన వివరాలను వలంటీర్లు పోలీసుశాఖ సేకరిస్తున్నారని మండిపడుతున్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 23-12-2022

## మూడేళ్ల తర్వాత మళ్లీ విజృంభణ

కరోనా మనల్ని ప్రశాంతంగా బ్రతికనిచ్చేలా లేదు. అది డిసెంబర్, 2019. చైనా.. వుహాన్ నగరంలోని ఓ నర్స్.. సీనియర్ డాక్టర్‌కి కాల్ చేసి.. ఏదో కొత్త వైరస్ లా ఉందని చెప్పింది. అలా మొదలైన అన్వేషణ.. కొన్ని రోజుల్లోనే కలకలం రేపింది. ఆ కొత్త వైరస్.. వుహాన్ లోని చాలా మందికి సోకుతున్న విషయం అర్థమైంది. అధికారుల అలర్ట్ జారీ అయ్యింది. అదే కరోనా వైరస్. సింపుల్‌గానే వదిలిపోతుంది అనుకుంటే.. ప్రపంచానికి పీడకలలా మారింది. మూడేళ్లైనా వదల్లేదు. ఎప్పటికి పోతుందో తెలీదు. ఇండియాలో బుధవారం తీవ్ర కలకలం రేగింది. చైనాలో కోవిడ్ మరణాల సంఖ్య పెరుగుతుందనే అంశంపై కేంద్ర ఆరోగ్య శాఖ.. రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఇండియాలోకి ఒమిక్రాన్ బిఎఫ్ –7 వేరియంట్ ఎంట్రీ ఇచ్చింది. చైనాలో ప్రస్తుతం ఉన్న దారుణ పరిస్థితులకు కారణమైంది ఈ వేరియంటే. గుజరాత్‌లోని వడోదరలో ఓ ఎన్ఆర్ఐ మహిళకు ఈ వేరియంట్ సోకినట్లు అధికారులు ధృవీకరించారు. జీనోమ్ సీక్వెనింగ్‌లో వేరియంట్ సోకినట్టు నిర్ధారణ అయ్యింది. దీంతో సదరు మహిళతో పాటు మరో ముగ్గుర్ని ఐసోలేషన్‌కు తరలించారు. ఇప్పటివరకు భారత్‌లో 3 ఒమిక్రాన్ బిఎఫ్ –7 వేరియంట్ కేసులు నమోదయినట్లు అధికారులు తెలిపారు. గుజరాత్‌లో రెండు కేసులు నమోదు కాగా మరో కేసు ఒరిస్సాలో వెలుగుచూసింది. దీంతో వైద్యారోగ్య అధికారులు అప్రమత్తం అయ్యారు. ఎయిర్‌పోర్టులలో హై అలర్ట్ ప్రకటించారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు ర్యాండమ్ టెస్ట్‌లు చేయాలని కేంద్రం ఆదేశించింది. చైనా నుంచి వచ్చే ప్రయాణికులకు కంపల్సరీగా కరోనా టెస్ట్‌లు చేయాలని అధికారులు ఆదేశించారు. విస్తృత వేగంతో వ్యాప్తి చెందే గుణం ఉంది ఈ వేరియంట్‌కు. ఇంక్యుబేషన్ వ్యవధి కూడా తక్కువకరోనాపై కేంద్ర ఆరోగ్యశాఖ అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించింది. కరోనా ముప్పు ఇంకా పోలేదని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ. రద్దీ ప్రాంతాల్లో జనం మాస్క్‌లను ధరించాలని కేంద్రం సూచించింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికైనా ప్రభుత్వం సిద్దంగా ఉన్నట్టు తెలిపింది. ప్రతి ఒక్కరు బూస్టర్ డోస్ వేసుకోవాలని సూచించింది. కొత్త వేరియంట్ కారణంగా కర్నాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌పోర్టులో టెస్ట్‌లను కంపల్సరీ చేశారు. ఒమిక్రాన్ బిఎఫ్ –7 వేరియంట్ కారణంగానే చైనాలో .. కరోనా పరిస్థితి ఔట్ ఆఫ్ కంట్రోల్ అయిపోయింది. అధికార యంత్రాగం చేతులు ఎత్తేయడంలో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. అంబులెన్స్‌ల కోసం వేలాది ఫోన్ కాల్స్ రావడంతో తలలు పట్టుకుంటున్నారు అధికారులు. ఆఖరికి కరోనాతో చనిపోయిన వాళ్ల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా వెయిటింగ్ లిస్ట్ పెరిగిపోతోంది. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బిఎఫ్ 7 తోనే చైనాలో వేగంగా కరోనా కేసులు పెరుగుతున్నట్టు గుర్తించారు. బీజింగ్‌తో సహా పలు నగరాలలోని ఆస్పత్రుల్లో ఎక్కడ చూసినా కరోనాతో చనిపోయిన వాళ్ల శవాల గుట్టలే కన్పిస్తున్నాయి. కరోనాతో రానున్న రోజుల్లో లక్షలాదిమంది చనిపోయే అవకాశముందని ఇప్పటికే నిపుణులు హెచ్చరిస్తున్నారు. చైనాలో 60 శాతం జనాభాకు కరోనా సంక్రమించే అవకాశముందని హెచ్చరికలు జారీ అయ్యాయి.ఎకానమిస్ట్ లోని తాజా రిపోర్ట్ ప్రకారం.. త్వరలోనే 15 లక్షల మంది చైనీయులు కరోనా వల్ల చనిపోతారు. ప్రస్తుతం ఎంత మందికి సోకుతోంది? ఒమైక్రాన్ వేరియంట్ తీవ్రత ఉంది అంశాల్ని లెక్కలోకి తీసుకొని ఈ రిపోర్ట్ ఇచ్చారు. ఇదే నిజమైతే.. భయంకరమైన పరిస్థితే. ఎకానమిస్ట్ జర్నల్ ప్రకారం.. చైనాలోని 60 శాతం మంది కరోనా బారిన పడే ప్రమాదం ఉందని చైనా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఫెంగ్ జిజియాన్ అంచనా వేశారు. 60శాతం మంది అంటే.. 84 కోట్ల మంది. అంతమందికి వైరస్ సోకితే ఇంకేమన్నా ఉందా.. కొత్త వేరియంట్లు పుట్టగలవు.చైనా జీరో కోవిడ్ పాలసీని ఇప్పుడు ఎత్తివేయడాన్ని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలోని అంటువ్యాధుల విభాగం ప్రొఫెసర్ జెన్‌మింగ్ చెన్ తప్పుపట్టారు. ఎందుకంటే చైనాలో ఇప్పుడు న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి. పెద్ద ఎత్తున ప్రజలు ప్రయాణాలు చేస్తారు. ఫలితంగా దేశమంతా కరోనా వ్యాపించే ప్రమాదం ఉంటుంది. జీరో కోవిడ్ పాలసీ ద్వారా చైనా ప్రభుత్వం కరోనా సోకిన ప్రతి ఒక్కర్నీ క్వారంటైన్ చేసింది. కఠిన ఆంక్షలు విధించింది. లాక్‌డౌన్లు కంటిన్యూ చేసింది. వీటిపై ప్రజలు తిరగబడటంతో.. డిసెంబర్ ప్రారంభంలో ఆంక్షలను సడలించింది. 2020 ప్రారంభం నుంచి అమెరికాలో నమోదైన కరోనా కేసుల సంఖ్య 10 కోట్లను దాటింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయనీ.. మళ్లీ వ్యాక్సిన్ల పంపిణీపై దృష్టి పెట్టాలని జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ కోరింది.

# ఏపీలో కాపు రాజకీయం

విజయవాడ, డిసెంబర్ 22, వంగవీటి కత్తి–కాపుని కాసే శక్తి .. రంగా హత్యకు గురైన ముప్పై ఏళ్ల తర్వాత ఆయన హత్య చుట్టూ ఏపీ పాలిటిక్స్ నడుస్తున్నాయి.. అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడు రంగా హత్యను తమ రాజకీయాలకు అనుగుణంగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాపు కులానికి చెందిన వంగవీటి రంగా హత్య అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం.. బెజవాడ నడిబొడ్డున తన ఇంటి ముందు ప్రజాసమస్యల మీద దీక్ష చేస్తున్న వంగవీటి మోహనరంగాను.. ప్రత్యర్థులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. కత్తులతో నరికి, బాంబులతో దాడి చేసి హత్య చేశారు. రంగా హత్య సమయంలో ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడంతో టీడీపీ వర్గీయులు ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారి ఆస్తులపై దాడులు జరిగాయి.. 45రోజుల పాటు బెజవాడలో కర్ఫ్యూ విధించాల్సి వచ్చింది. అప్పట్లో అటు దేవినేని నెహ్రూ, వంగవీటి రంగా కుటుంబాల మధ్య ఆధిపత్య పోరులో ఈ హత్యలు జరిగాయని బెజవాడ వాసులు చెబుతుంటారు. ఈ రెండు వర్గాల మధ్య పోరులో అటు దేవినేని కుటుంబంలో దేవినేని గాంధీ, దేవినేని మురళిలు హత్యకు గురికాగా ఇటు వైపు వంగవీటి రంగాతో పాటు ఆయన సోదరుడు వంగవీటి రాధాకృష్ణ హత్యకు గురయ్యారు. అలాగే రెండువర్గాలకు చెందిన కార్యకర్తలు ఎంతోమంది హత్యకు గురయ్యారు.. రంగా మరణం అనంతరం జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం పాలయింది. అప్పటి నుంచి ఏపీలో అటు రెండు ప్రధాన కులాలైన కమ్మ, కాపు మధ్య చిచ్చు రగిలింది. రంగా మరణానంతరం ఆయన్ని కాపు కులానికి నాయకుడిగా బావిస్తూ వస్తున్నారు. అందుకే ప్రతి ఎన్నికల్లోనూ కాపు ఫ్యాక్టర్ అనేది కీలకంగా మారింది.ప్రతి ఎన్నికల్లోనూ రంగా హత్య అంశం తెరమీదికి వస్తూనే ఉంటుంది. ఏపీలో రంగాకు ఆరువందలకు పైగా విగ్రహాలు ఏర్పాటు చేశారంటే ఆయన హవా ఏంటో అర్థం చేసుకోవచ్చు..చనిపోయి ఇన్నేళ్లయినా ఇంకా ఏపీ పాలిటిక్స్ లో ఆయన పేరు వినిపిస్తూనే ఉంటుంది. రంగా హత్య తర్వాత ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేదు?ముద్రగడపద్మనాభంలాంటివారు కొంతవరకూ కాపు నాయకుడిగా కాపు రిజర్వేషన్ల కోసం పోరాటం చేశారు.2014 ఎన్నికల తర్వాత నుంచి రంగా హత్య అంశం ప్రతి ఎన్నికల్లోనూ తెరమీదికి వస్తూనే ఉంది. పవన్ కల్యాణ్ జనసేన పార్టీ ఎంట్రీ తర్వాత కాపు అంశం మరింత ప్రాధాన్యతాంశంగా మారింది. కాపు కులం నుంచి గతంలో చిరంజీవి పార్టీ పెట్టినప్పటికీ ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేశారు. ఆ తర్వాత రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్ కూడా కాపుల నాయకుడిగానే ఎంట్రీ ఇచ్చారు. ఆయన ఎంట్రీ తర్వాత కాపు కులస్తులంతా ఎటువైపు ఉండాలనేదానిపై ఏపీ పాలిటిక్స్ లో విపరీతమైన చర్చ జరుగుతూనే ఉంది. 2014 ఎన్నికలకు ముందే పార్టీ పెట్టినప్పటికీ పవన్ కల్యాణ్ డైరెక్ట్ గా పోటీ చేయకపోయినప్పటికీ టీడీపీ కి మద్దతిచ్చారు. దీంతో ఆటోమేటిక్ కాపుల్లో మెజార్టీ టీడీపీకి ఓటేయడంతో ఆ పార్టీ విజయం సాధించింది. కానీ 2019ఎన్నికల్లో అదే కాపులు రెండు వర్గాలుగా చీలి అటు పవన్ కల్యాణ్ వైపు ఇటు వైసీపీ వైపు మళ్లారు.అన్ని రాజకీయపార్టీలకు కాపు ఓట్లు కావాలి.. అందుకు ప్రతిసారి రంగా హత్య ప్రస్తావన తేవాలి..తద్వారా కాపులను ఆకట్టుకోవాలి..ఇది రాజకీయ పార్టీల వ్యూహం. ఈ వ్యవహారంలో ప్రతిసారి కాపులు ఏదో పార్టీ వ్యూహంలో చిక్కుకుంటూనే ఉన్నారు. ఈసారి ఇలా ఓట్లు చీలకుండా ఉండేందుకు అన్ని పార్టీలు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర ముందే రంగా హత్యను తెరమీదికి తెస్తున్నారు. రంగాను టీడీపీ నాయకులే హత్య చేశారంటూ వైసీపీ నాయకులు ఆ అంశాన్ని జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. పవన్ కల్యాణ్ టీడీపీతో కలిసి పొత్తులోవెళ్లినా కూడా కాపు ఓట్లు అటువైపు వెళ్లకుండా రంగా హత్య లో టీడీపీని దోషిగా చూపించే ప్రయత్నం చేస్తోంది వైసీపీ..ఇటు టీడీపీ కూడా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. అందుకే రంగా వర్ధంతికి రోజు టీడీపీ నేతలు గంటాశ్రీనివాస్, బోండాఉమల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. రంగా హత్య అనేది రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘటనే కానీ? ఇది టీడీపీకి సంబంధం లేని విషయం అన్నట్టుగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. రంగా హత్య అంశాన్ని మరోసారి తెరమీదికి తెచ్చారు వైసీపీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ?రంగా హత్య జరిగిన సమయంలో టీడీపీ గూండాలు అధికారంలో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఏపీలో..మరోసారి రంగా హత్య వ్యవహారం ఏపీలో హాట్ టాపిక్ అయింది.. రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణను పక్కన ఉండగానే టీడీపీపై తీవ్ర ఆరోపణలు చేయడం ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి ఇప్పుడు వంగవీటి రాధాకృష్ణ టీడీపీలోనే ఉన్నారు. తాను కొనసాగుతున్న పార్టీపై అధికార వైసీపీ కామెంట్ చేసినప్పటికీ వంగవీటి రాధాకృష్ణ ఎక్కడా రియాక్ట్ కాలేదు..ప్రతి ఏటా రంగా వర్ధంతి రోజు బెజవాడ బందరురోడ్డులోని ఆయన ఇంటికి ఎదుట ఉన్న రంగా విగ్రహానికి ఆయనకుమారుడు కొంతమంది అనుచరులు దండే సి నివాళి అర్పించడం మినహా పెద్దగా కార్యక్రమాలు ఏమీ ఉండేవి కావు..ఆయన అనుచరులు మిగిలిన ఏరియాల్లో చిన్నచిన్న కార్యక్రమాలు చేసేవారు. కానీ ఈ స్థాయిలో బహిరంగ సభలకు పిలుపునివ్వడం, కాపుకులస్థులందర్నీ ఒక చోటికి చేర్చడం లాంటివి జరగలేదు..కానీ ఇప్పుడు ఏపీలో రంగా హత్య ఘటనఅనేది వచ్చే ఎన్నికల్లో కీలకం కాబోతోంది..కాపు ఓట్లపై కన్నేసి అధికార, ప్రతిపక్ష పార్టీలు కాపులందర్నీ తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.బెజవాడలో వంగవీటి మోహనరంగాది ఒక చరిత్రే.. అప్పట్లో ఎన్నో లక్షల మందికి ఆరాధ్యుడు వంగవీటి రంగా..కానీ ఆయన్ని రాజకీయాల కోసం కేవలం ఒక కులానికి పరిమితం చేస్తున్నారు రాజకీయనాయకులు..నిజంగా ఆ రోజుల్లో వంగవీటి కేవలం కాపులకే అండగా నిలిచేవారా ..అంటే కాదనే సమాధానం బెజవాడలో వినిపిస్తుంది. నిజానికి అప్పట్లో అసలు బెజవాడలో కమ్మ,కాపు అనే ఈక్వేషన్లు లేనేలేవని రంగా సన్నిహితులు చెబుతారు. అసలు రంగా కులాలను పెద్దగా పట్టించుకునే వారు కాదు..కష్టమొచ్చిందని ఏ కులంవారైనా సరే తన దగ్గరకు వస్తే చాలు.. వెంటనే ఆ సమస్య పరిష్కారం కోసం తానే స్వయంగా వెళ్లిపోయారు.. రిక్షా కార్మికుల నుంచి మొదలుకుని ఏ స్థాయిలో ఉన్నవారైనా సరే ఆపదలో ఉంటే చాలు రంగా పరిగెత్తుకొచ్చేవారని వారి తరఫున కొట్లాడేవారని చెబుతుంటారు..అందుకే ఆయనకు అంతటి ప్రజాధరణ.. నిజానికి ఆయన సతీమణి రత్నకుమారి కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు..ఆ రోజుల్లో ఆయన సన్నిహితులు, అనుచరులు అందరూ వేర్వేరు సామాజికవర్గాలకు చెందినవారే ఉండేవారు. ఆయనకు నిజంగా కుల ఫీలింగ్ ఉండి ఉంటే అసలు దేవినేని నెహ్రూ కుటుంబం తో ఆయన స్నేహం ఎందుకు చేసేవారని కొంతమంది ప్రశ్నిస్తుంటారు. మొదట్లో దేవినేని గాంధీ, దేవినేని నెహ్రూ , వంగవీటి రాధాకృష్ణ, వంగవీటి రంగాలు అత్యంత సన్నిహితులు.. విద్యార్థి నాయకులుగా దేవినేని సోదరులు, అప్పటికే బెజవాడలో యూనియన్ నాయకులుకు ఒక స్థాయిలో ఉన్న వంగవీటి కుటుంబంతో అత్యంత సాన్నిహితంగా ఉండేవారు.. వంగవీటి రత్నకుమారిని?రంగా వివాహమాడిన సమయంలోనూ వీరంతా కలిసే ఉన్నారు. ఆ తర్వాత జరిగిన కొన్ని పరిణామాల వల్ల దేవినేని, వంగవీటి కుటుంబాల మధ్య చిచ్చు రేగింది.. ఆ తర్వాత రెండు కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులు హత్యకు గుర్యయ్యారు. దేవినేని కుటుంబం నుంచి దేవినేని గాంధీ, దేవినేని మురళి హత్యకు గురైతే రంగా కుటుంబం నుంచి వంగవీటి రాధాకృష్ణ, వంగవీటి రంగా హత్యకావించబడ్డారు. ఈ రెండు కుటుంబాల మధ్య నిజంగా ఆ సమయంలో విబేధాలు తలెత్తకుండా ఉండిఉంటే చరిత్ర మరోలా ఉండేది..బహుశా వంగవీటి రంగా దేశరాజకీయాలను శాసించేవారేమో.. అంతటి నాయకుడిని ఇప్పటికీ ఒక కులానికి పరిమితం చేసేస్తూ ఆ కుల ఓట్ల కోసం రంగా హత్యను పదేపదే గుర్తుకు తెస్తున్నారు నేటి రాజకీయనాయకులు.

# కమలానికి రూట్ మ్యాప్ ఏదీ

విజయవాడ, డిసెంబర్ 22, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీజేపీ పాత్ర చాలా పరిమితం. కానీ దేశం మొత్తం బీజేపీ పురోగమిస్తూంటే.. ఏపీలో మాత్రం ఒక్క అడుగూ ముందుకు పడటం లేదు. ఒక్కో సారి ప్రభుత్వంపై పోరాటం అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనసేనతో పొత్తు ఉంటుందని చెబుతారు కానీ.. అది వన్ సైడ్ మాత్రమే ఉంటుంది. జనసేన వైపు నుంచి ఎలాంటి సపోర్ట్ ప్రకటన రాదు. ఇటీవల నుంచి బీజేపీ నేతలు పూర్తిగా సైలెంట్ అయ్యారు. మీడియాలో కూడా హడావుడి తగ్గించారు. ఇదేమైనా వ్యూహమా లేకపోతే.. నాయకత్వంలో స్తబ్దత ఏర్పడిందా అన్నది క్యాడర్ కు కూడా క్లారిటీ లేకుండా పోయింది. ఏపీలో మందస్తు ఎన్నికలు వస్తాయో రావో కానీ.. వైసీపీ, టీడీపీ మాత్రం రంగంలోకి దిగిపోయాయి. గడప గడపకు మన ప్రభుత్వం అని వైసీపీ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని.. టీడీపీ ప్రతీ ఇంటికి వెళ్లి తామున్నామని గుర్తు చేస్తోంది. జనసేన పార్టీ ఇలా ఇంటింటికి వెళ్లే ప్రోగ్రాం పెట్టుకోకపోయినా.. అడపాదడపా వార్తల్లో ఉండే పోరాటాలు చేస్తోంది. కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం రాడార్‌లో చాలా పరిమితంగా కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో పూర్తిగా సైలెంట్ అయిపోయారు. యాక్టివ్ గా ఉండే యువ నేతలు కూడా పార్టీపై పెద్దగా ఫోకస్ చేయడం లేదు. దీనికి కారణమేమిటో మాత్రం స్పష్టత లేకుండా పోయింది. జనసేన పార్టీ తాను వైసీపీ ముక్త ఏపీ కోసం పని చేస్తానని ప్రకటించింది. ఎన్నికల్లో ఓట్లు చీలకుండా చూసుకుంటానని పవన్ కల్యాణ్ చెబుతున్నారు. ఆయన ఒకే మాట మీద ఉన్నారు. అయితే బీజేపీ నేతలు మాత్రం తాము జనసేనతో కలిసే పోటీ చేస్తామని చెబుతున్నారు. కానీ వీరి వైపు ఒక్కరంటే ఒక్క జనసేన నేత కూడా మాట్లాడటం లేదు. తాము బీజేపీతో పొత్తులో ఉన్నామని అంటున్నారు కానీ.. ఆ పార్టీతో కలిసి పోటీ చేస్తామని మాత్రం చెప్పడం లేదు. బీజేపీ నేతలు మాత్రమే ఏకపక్షంగా ప్రకటనలు చేస్తున్నారు. పోనీ బీజేపీతో కలిసి పోటీ చేసేందుకు జనసేన ఆసక్తి చూపుతుందా అంటే.. అదీ లేదు. కనీసం రాజకీయ పోరాటాల్లోనూ రెండు పార్టీల నేతలు కలవడం లేదు. దీంతో.. జనసేనతో బీజేపీ పొత్తు ఉటుందంటే ఎక్కువ ఎవరూ నమ్మడం లేదు. ఏపీ బీజేపీకి పెద్దగా బలం లేకపోయినప్పటికీ సుదీర్ఘంగా పార్టీలో పాతుకుపోయిన నేతల మధ్య ఆధిపత్య పోరాటాలు మాత్రం భీకరంగా జరుగుతూ ఉంటాయి. ఇటీవలి కాలంలో సోము వీర్రాజును అధ్యక్షుడిగా మార్చేస్తారని ప్రచారం జరిగింది. సత్యకుమార్ ను ఏపీ బీజేపీకి అధ్యక్షుడ్ని చేయాలని కొంత మంది అసంతృప్త నేతలు లాబీయింగ్ చేశారని కూడా చెప్పుకున్నారు. అదే సమయంలో సోము వీర్రాజు పార్టీని నాశనం చేస్తున్నారని కన్నా లక్ష్మినారాయణ వంటి నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన పార్టీ మారిపోతారన్న ప్రచారం జరిగింది. ఇటీవల ఆయన కాపు నేతల సమావేశాల్లో పాల్గొంటున్నారు. జనసేన పార్టీ కీలక నేత నాదెండ్లతోనూ చర్చలు జరిపారు. ఇవన్నీ బీజేపీలో చర్చనీయాంశం అయ్యేవే. ప్రస్తుతానికి ఏపీ బీజేపీ నేతలు క్లూ లెస్ గా ఉన్నారు. ఏపీలో రాజకీయపోరాటంపై హైకమాండ్ స్పష్టమైన సూచనలు ఇవ్వకపోవడమే దీనికి కారణం అనుకోవచ్చు. గతంలో ఎక్కువగా ఏపీలోనే తిరిగే పార్టీ వ్యవహారాల కో ఇంచార్జ్ సునీల్ ధియోధర్ పెద్దగాఏపీలో కనిపించడం లేదు. ఇతర విషయాల్లో పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరిస్తున్న హైకమాండ్.. ఏపీలో ఏ మాత్రం చాన్సుల్లేవని డిసైడైపోయి.. పూర్తిగా పక్కన పెట్టేసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏదైనా... ఏపీలో బీజేపీ పరిస్థితి మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు.

# ఫ్లెక్సీలకు ప్రత్యామ్నాయంగా కాటన్ వస్త్రం

గుంటూరు, డిసెంబర్ 22, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీలో ఫ్లెక్సీలను నిషేధించాలని నిర్ణయించుకుంది. 21 జనవరి, 2023 నుండి నిషేధం అమల్లోకి రానున్నది. ఈ నిర్ణయం గతంలోనే తీసుకుంది. అయితే ఫ్లెక్సీల మీద ఆధారపడిన పరిశ్రమ కుదేలయ్యే పరిస్థితి ఉండటం.. పెద్ద ఎత్తున ఉపాధి కోల్పోతారని తేలడంతో.. వాయిదా వేసింది. ఇప్పుడు ప్రత్యామ్నాయం చూపించాలని అనుకుంటోంది. ఇందుకోసం ప్లాస్టిక్ బ్యానర్స్ కు ప్రత్యామ్నాయంగా కాటన్ వస్త్రంపై ముద్రించేందుకు అనుగుణంగా ఉన్న యంత్రాలు, ముద్రించేందు కావలసిన ముడిసరుకులను అందించే పరిశ్రమలు, ఫ్లెక్స్ ప్రింటర్స్ కు అవగాహన కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విజయవాడలో 'ప్రత్యామ్నాయ ప్లాస్టిక్ బ్యానర్స్' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఫ్లెక్సీల వ్యాపారాలు వందల మంది వచ్చారు. ఉన్నతాధికారులు కూడా వచ్చారు. ఈ సందర్భంగా ఫ్లెక్స్ యంత్రాలను వస్త్రాల పై ముద్రించే యంత్రాలుగా మార్చేందుకు కలిగే ఇబ్బందులు, అభిప్రాయాలను తెలియజేయాలని ఫ్లెక్సీ వ్యాపారులను ఉన్నతాధికారులు కోరారు. ప్రభుత్వపరంగా ప్లాస్టిక్ బ్యానర్స్ ప్రింటర్స్ కు ప్రత్యామ్నాయ మార్గాలకు కావలసిన యంత్రాల మార్పునకు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ ను వినియోగించడం వలన పర్యావరణానికి, మానవాళి మనుగడకు కలిగే నష్టం పెద్దస్థాయిలో ఉంటుందన్నారు. ప్రజలంతా స్వచ్ఛదంగా ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించడంలో భాగస్వాములు కావాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి సంపదలైన గాలి, నీరు, నేలను అందించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ప్లాస్టిక్ బ్యానర్లకు ప్రత్యామ్నాయంగా కాటన్ వస్త్రంపై ముద్రించేందుకు కావాల్సిన యంత్రాలు, ముడిసరుకులు, ప్రింటింగ్ పరికరాలు వాటి యొక్క పని తీరును ప్రదర్శించారు. దేశంలోని చెన్నై, కోయంబత్తూరు, తమిళనాడు, హైదరాబాద్ వంటి వివిధ ప్రాంతాల నుండి ఈ యంత్రాలు, ముడిసరుకులను పంపిణీ చేసే పరిశ్రమలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్లెక్స్ బ్యానర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా ఇప్పటికప్పుడు కాటన్ వస్త్రాల పై ముద్రణ సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, ఆచరణకు చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వం నిషేదాన్ని ప్రకటించినందున ఈ రంగం పై ఆదారపడిన అనేక మంది రోడ్డున పడ్డారన్నారు. క్లాత్ బ్యానర్ పై ముద్రణ కు కావాల్సిన మిషనరీ కొనుగోలుకు ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించాలని ఫ్లెక్స్ ఓనర్స్ డిమాండ్ చేశారు. బ్యాంకులు ఇప్పుడున్న పరిస్దితుల్లో ఫ్లెక్స్ ప్రింటింగ్ అంటేనే రుణం ఇవ్వమని తెగేసి చెబుతున్నాయన్నారు. దీంతో పరిశ్రమ పై ఆదారపడిన వారి పరిస్దితి ఆగమ్యగోచరంగా మారింద.. ప్రభుత్వం పూర్తి స్దాయిలో చర్యలు తీసుకుంటేనే.. భవిష్యత్ లో త్వరగా కోలుకోగలమని అన్నారు.

# పత్తికి అంతరపంటగా గంజాయి...

గుంటూరు, డిసెంబర్ 22, మత్తు వాసన ఏపీని వీడటం లేదు. ఇంతవరకు ఏజెన్సీ ప్రాంతాలకే పరిమతమైన ఈ గంజాయి సాగు ఇప్పుడు రాష్ట్రమంతటా విస్తరించింది. రాష్ట్రంలో యువత పెద్ద ఎత్తున గంజాయికి అలవాటు పడ్డట్లు అనధికారింగా తెలుస్తుంది. దీంతో అధికారులు యువతను చిత్తు చేస్తున్న మత్తు పదార్థాల సప్లై, వినియోగంపై మరింత ఫోకస్ పెంచారు. తాజాగా ఉమ్మడి గుంటూరు జిల్లా గంజాయి వాసన గప్పుమనింది. అత్యాశకు పోయి అడ్డంగా బుక్ అయ్యాడో రైతు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో గంజాయి సాగు చేస్తున్న రైతు నిర్వాహకాన్ని వెలుగులోకి తెచ్చారు అధికారులు. పత్తి పంటలో అంతర్ పంటగా గంజాయిని పండిస్తున్నట్లు గుర్తించారు అధికారులు. పొలాన్ని మొత్తం తనిఖీ చేసి గంజాయి మొక్కలను ధ్వంసం చేశారు సెబ్ అధికారులు. గంజాయి సాగు చేస్తున్న రైతును అదుపులోకి తీసుకున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేస్తున్నారు.గంజాయి కోసమే పంటను వేస్తున్నాడా?.. లేక ఎవరైనా చెబితే ఇలా చేశాడా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. నార్కోటిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించిన 24గంటల్లోనే సెబ్ అధికారులు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టారు. ఈక్రమంలోనే పల్నాడు జిల్లాలో గంజాయి సాగును అడ్డుకున్నారు.డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని మార్చాలని అధికారులను ఆదేశించారు సీఎం జగన్. ఎక్కడా మాదక ద్రవ్యాల వినియోగం ఉండకూడదన్నారు. ఎక్సైజ్ శాఖపై ఇటీవల సమీక్ష చేశారు ముఖ్యమంత్రి జగన్. 14500 టోల్‌ఫ్రీ నెంబర్‌ని బాగా ప్రచారం చేయాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, 14500 సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వారంలో ఒకరోజు తప్పనిసరిగా సమావేశం కావాలన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగు జరగకుండా చూడాలని, అక్రమ మద్యాన్ని పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు ముఖ్యమంత్రి జగన్.

# గుడివాడ బరిలో ఎన్ ఆర్ ఐ

విజయవాడ, డిసెంబర్ 22, గుడివాడ టీడీపీలో కొత్త పంచాయతీ తెరమీదకు వచ్చింది. పార్టీ టికెట్ ఆశిస్తూ ఓ ఎన్ ఆర్ ఐ చేస్తున్న హడావిడితో.. అక్కడ రావి వెంకటేశ్వరరావుతో కోల్డ్‌వార్ మొదలైందట. గతంలో ఇదేవిధంగా వచ్చిన కొందరు కొన్నాళ్లు చర్చల్లో ఉన్నా తర్వాత సోదిలో లేకుండా పోయారు. ఎన్ ఆర్ ఐ మాత్రం పక్కా స్కెచ్‌తోనే ఫీల్డ్‌లోకి దిగినట్టు కనిపిస్తోంది.గుడివాడ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల్లో అందరికళ్లు ఈ సీటు మీదే ఉంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. మాజీ మంత్రి కొడాలి నాని ప్రాతినిధ్యం వహిస్తున్న గుడివాడను ఎలాగైనా సరే తమ ఖాతాలో వేసుకోవాలని టీడీపీ చూస్తోంది. టీడీపీ అధినేతను.. ఆయన కుమారుడిని ఓ రేంజ్‌లో విమర్శిస్తున్న నానిపై టీడీపీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి. సొంత సామాజికవర్గంలోనూ మాజీ మంత్రిపై వ్యతిరేకత ఉందని ప్రచారం జరుగుతోంది. కొడాలి నానిపై టీడీపీ ప్రత్యేక ఫోకస్ పెట్టినా.. గుడివాడలో మాజీ మంత్రిని ఢీకొట్టే సమర్థుడైన నాయకుడు ఎవరనేది సైకిల్ పార్టీలో పెద్ద బ్లాంక్. సరైన అభ్యర్థి దొరకడం లేదని చెవులు కొరుక్కుంటున్నారు.గుడివాడ టీడీపీ ఇంఛార్జ్‌గా రావి వెంకటేశ్వరరావు ఉన్నారు. కొడాలి ముందు రావి బలం.. బలగం ఏ మాత్రం సరిపోదనే చర్చ పార్టీలోనే ఉందట. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గత ఎన్నికల్లో దేవినేని అవినాష్‌ను టీడీపీ బరిలో దించింది. అవినాష్‌పై స్థానికేతరుడనే ముద్ర వేయడం.. కాపు సామాజికవర్గం ఓట్లు జనసేనకు మళ్లడంతో నాని గెలిచారు. వచ్చే ఎన్నికల్లో మాత్రం పక్కాగా అడుగులు వేయాలని టీడీపీ భావిస్తోంది. అయితే ఆ ఆలోచనలకు తగ్గట్టుగా బలమైన అభ్యర్థి అధిష్ఠానానికి తారసపడటం లేదట. రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నా.. అవి వర్కవుట్ కావడం లేదు. తాజాగా వెనిగండ్ల రాము గుడివాడలో ఎంట్రీ ఇచ్చారు. ఇదే నియోజకవర్గానికి చెందిన ఆయన కొత్త సమీకరణాలతో అడుగుపెట్టారట.రాము కమ్మ సామాజికవర్గానికి చెందిన నాయకుడే అయినప్పటికీ.. ఆయన భార్యది ఎస్సీ సామాజికవర్గం. ఆ కాంబినేషన్ గుడివాడలో వర్కవుట్ అవుతుందని టీడీపీ పెద్దల ముందు చర్చకు పెట్టారట రాము. అధిష్ఠానం ఆయనకు ఏం చెప్పిందో ఏమో.. రాము మాత్రం టీడీపీ టికెట్ తనకే కన్ఫామ్ అని చెప్పుకొని తిరుగుతున్నారు. పార్టీ పెద్దలు చెప్పబట్టే ఆయన గుడివాడలో తిరుగుతున్నారనేవాళ్లూ ఉన్నారు. ఏదో సాదాసీదాగా కాకుండా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు రాము. ముందుగా ఎస్సీ ఓట్లను టార్గెట్ చేస్తూ.. ఎస్సీ పల్లెల్లో పర్యటనలు చేస్తున్నారు.

# వరుస పర్యటనలతో చంద్రబాబు బిజీ బిజీ



విజయనగరం, డిసెంబర్ 22, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జిల్లాల పర్యటన జోరుగా చేస్తున్నారు. ఆయన పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన కనిపిస్తుంది. అందుకే రెట్టించిన ఉత్సాహంతో ఆయన జిల్లాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఒక్కొక్క జిల్లాలో మూడు నియోజకవర్గాలను చుట్టేసి మరీ వస్తున్నారు. కార్యకర్తలు, పార్టీ నేతలతో సమావేశమవుతున్నారు. వచ్చే ఎన్నికలకు వారిని కార్యోన్ముఖులను చేస్తున్నారు. అయితే ఈ సందర్భంగా అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇచ్చేందుకు కూడా కొందరికి హామీ ఇస్తున్నారని తెలిసింది. అయితే ఇందుకు గెలిచి రావాలని వారిని మరింత ఉత్సాహ పరుస్తున్నారు. ఇది కొందరికి వెటకారంగా అనిపించవచ్చు. కానీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తామన్న నమ్మకంతోనే చంద్రబాబు ఎంపిక చేసుకున్న కొందరికి మంత్రి పదవి హామీ ఇస్తున్నట్లు పార్టీలో ఇన్నర్ వర్గాల టాక్. ఇక 2019 ఎన్నికల్లో గెలిచిన 23 మంది ఎమ్మెల్యేల్లో దాదాపు సిట్టింగ్ లందరికీ టిక్కెట్ లను చంద్రబాబు ముందుగానే కన్ఫర్మ్ చేశారు. వారు తిరిగి ఎమ్మెల్యేలుగా బరిలోకి దిగనున్నారని ముందుగానే తెలిసిపోయింది. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వారిలో అధికశాతం మందికి మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబు ముందుగానే డిసైడ్ అయ్యారు. అయితే అందులో కొందరికి సామాజికవర్గాల పరంగా కొంత ఇబ్బందులు ఎదురవుతాయి. అయితే ఇప్పుడు తన వెంట ఉన్న వారందరికీ మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. 23 మంది గెలిస్తే అందులో నలుగురు పార్టీని వీడారు. గంటా శ్రీనివాసరావు ఊగిసలాటలో ఉన్నారు. దీంతో చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణలను ఇందులో నుంచి మినహాయిస్తే పదిహేను మందిలో అత్యధిక శాతం మందికి మంత్రి పదవులు దక్కుతాయని పార్టీలోనే ప్రచారం జరుగుతుంది. అందులో ప్రధానంగా ప్రకాశం జిల్లా కొండపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, సీనియర్ నేత బుచ్చయ్య చౌదరి, అచ్చెన్నాయుడు, రేపల్లె నియోజకవర్గం అనగాని సత్యప్రసాద్, ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే మంతెన రామరాజు వంటి వారికి టీడీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి గ్యారంటీ అన్న చర్చ జరుగుతోంది. చంద్రబాబు నుంచి కూడా అదే భరోసా నేతలకు లభించింది. ఇక కమ్మ సామాజికవర్గం నేతల విషయంలోనే కొంత ఆలోచించాల్సి వస్తుంది. గద్దె రామ్మోహన్, పయ్యావుల కేశవ్, వెలగపూడి రామకృష్ణ బాబు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావులు వంటి వారికి కొందరికే మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లభించవచ్చు. వీరిలో అందరూ సీనియర్లే. అందరూ రెండు నుంచి మూడు సార్లు గెలిచిన ఎమ్మెల్యేలు. ప్రతి ఒక్కరూ అధికారంలోకి రాగానే మంత్రి పదవిని ఆశిస్తారు. వీరందరికీ నామినేట్ పదవులు ఇవ్వాలన్నా కుదిరేపని కాదు. అదే అసలు సమస్య. వారికి వేరే విధంగా ప్రయోజనాలు చేకూర్చాల్సి ఉంటుంది. మరోవైపు కొందరు సీనియర్లకు కూడా మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. వారిలో కొందరు ఎమ్మెల్సీలు కూడా ఉంటారట. మంత్రివర్గంలో తన సామాజికవర్గానికి చెందిన అంతమందికి చోటు ఇవ్వరు. ఇచ్చే అవకాశం లేదన్నది పార్టీ వర్గాల్లో చర్చ. అసలు గెలిచి అధికారంలోకి వస్తేనే కదా? ఈ సమస్య అనే వారు లేకపోలేదు. గెలిస్తే మాత్రం చంద్రబాబుకు ఈ సామాజికవర్గం నేతలను సంతృప్తిపర్చడం కత్తిమీద సామే అవుతుందన్నది పార్టీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. అందుకే అంతర్గత సమావేశాల్లో చంద్రబాబు మంత్రిపదవులు చెప్పి నేతల్లో ఆశలు కల్పిస్తున్నారట. వారు యాక్టివ్ అవుతారన్నది ఆయన ఆలోచన కావచ్చు. చంద్రబాబు బుర్రే .. బుర్ర కదా? అందుకే ఇప్పుడు టీడీపీ నేతలం దరూ యాక్టివ్ అయ్యేలా ఎక్కడికక్కడ మంత్రి పదవి హామీని చంద్రబాబు ఎడాపెడా ఇచ్చేస్తున్నారట. మరి ఆ నేతల ఫేట్ ఎలా ఉండనుందో? టీడీపీ? తిరిగి అధికారంలోకి వస్తుందో? లేదో? కాలమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్క తెలుగువాడు మన పివి

**-నేడు ఆయన వర్ధంతి**



భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్క తెలుగువాడు మన పీవీ. పీవీ గా ప్రసిద్ధుడైన ఆయన బహుభాషావేత్త, రచయిత. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తి. 1957లో మంథని నుండి శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పివి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం అతని ఘనకార్యం. తెలంగాణ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్నాబాయి, సీతారామరావు దంపతులకు పీవీ జన్మించాడు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలుపెట్టాడు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు అతనును దత్తత తీసుకోవడంతో అప్పటినుండి పాములపర్తి వేంకట నరసింహారావు అయ్యాడు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ వందేమాతరం గేయాన్ని పాడాడు. దీంతో తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అతనును బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుడి ఇంట్లోనే ఉంటూ 1940 నుండి 1944 వరకు ఎల్లెల్బీ చదివాడు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు ల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమంలోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నాడు. బూర్గుల శిష్యుడిగా కాంగ్రెసు పార్టీలో చేరి అప్పటి యువ కాంగ్రెసు నాయకులు మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్ లతో కలిసి పనిచేసాడు. 1951లో అఖిల భారత కాంగ్రెసు కమిటీలో సభ్యుడిగా స్థానం పొందాడు. 1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. ఇదే నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968–71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించాడు. 1969 నాటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అప్పుడే చల్లారింది. ముఖ్యమంత్రిని మార్చడమనేది కాంగ్రెసు పార్టీ ముందున్న తక్షణ సమస్య. తెలంగాణా ప్రజల, ఉద్యమనేతల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణా ప్రాంత నేతను ముఖ్యమంత్రిగా ఎంపిక చెయ్యడమనేది అనివార్యమయింది. తెలంగాణా ప్రాంతం నుండి ముఖ్యమంత్రి పదవి ఆశించే వారు తక్కువేమీ లేరు. వివాదాల జోలికి పోని ఆయన వ్యక్తిత్వం, పార్టీలోని ఏ గ్రూపుకూ చెందని ఆయన రాజకీయ నేపథ్యం ఆయనకు 1971 సెప్టెంబర్ 30 న ముఖ్యమంత్రి పదవిని సాధించిపెట్టాయి. ప్రధానమంత్రిగా పీవీ కి ప్రధానమంత్రి పదవి అనుకోకుండా వరించింది. 1991 సార్వత్రిక ఎన్నికలలో పోటీ చెయ్యకుండా, దాదాపుగా రాజకీయ సన్యాసం తీసుకున్నాడు. ఆ సమయంలో రాజీవ్ గాంధీ హత్య కారణంగా కాంగ్రెసు పార్టీకి నాయకుడు లేకుండా పోయాడు. ఆ సమయంలో తనకంటూ ప్రత్యేక గ్రూపు లేని పీవీ అందరికీ ఆమోదయోగ్యుడుగా కనపడ్డాడు. దాదాపుగా వానప్రస్థం నుండి తిరిగివచ్చి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం నుండి గంగుల ప్రతాపరెడ్డిచే రాజీనామా చేయించి, అక్కడి ఉప ఎన్నికలో గెలిచి, పీవీ లోక్‌సభలో అడుగుపెట్టాడు. సాటి తెలుగువాడు ప్రధాని అవుతున్నాడని నంద్యాల పార్లమెంట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికలలో ఎన్.టి.రామారావు ఆయనపై తెలుగు దేశం అభ్యర్థిని పోటీలో పెట్టలేదు. అయితే ప్రభుత్వానికి, కాంగ్రెసు పార్టీకి అది చాలా క్లిష్టసమయం. ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ లేని పరిస్థితి. సహజ సిద్ధంగా ఉన్న తెలివితేటలు, కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో ఆయనకు ఉన్న అపార అనుభవం ఆయనకు ఈ క్లిష్టసమయంలో తోడ్పడ్డాయి. ఐదు సంవత్సరాల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రుల్లో నెహ్రూ, గాంధీ కుటుంబంబాల బయటి మొదటి వ్యక్తి, పీవీయే. మైనారిటీ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తూ కూడా, ఇది సాధించడం ఆయన రాజనీతికి, చాకచక్యానికి నిదర్శనం. అందుకే ఆయన్ని అపర చాణక్యుడు అని అన్నారు. తన ఆత్మకథ రెండో భాగం వ్రాసే ఉద్దేశం ఆయనకు ఉండేది. ఆ కార్యం నెరవేరకుండానే, 2004, డిసెంబర్ 23 న పి.వి.నరసింహారావు కన్నుమూసాడు. ఆయనకు ముగ్గురు కొడుకులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు.

# కర్నూలు కార్పొరేషన్ వింత పోకడలు

కర్నూలు, డిసెంబర్ 22, చెత్త పన్ను వసూలు కోసం కర్నూలు కార్పొరేషన్ వింత పోకడలు అనుసరిస్తోంది. చెత్త పన్ను కట్టకపోతే పింఛన్ రాదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవనీ బెదిరింపులకు పాల్పడుతున్నారు. అవేమీ లేని వారికి కుళాయి కనెక్షన్ కట్ చేస్తాం అంటూ బెదిరిస్తున్నారు. చెత్త పన్ను వసూలు చేసేందుకు తాజాగా నగరంలోని శ్రీరాం నగర్‌కు చెందిన ఓ వ్యక్తి వద్దకు వలంటీర్, శానిటరీ సెక్రటరీ వెళ్లారు. తాను చెత్త పన్ను కట్టనని ఆ వ్యక్తి చెప్పడంతో వారు శానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు ఫోన్ చేశారు. ‘ చెత్త పన్ను కట్టాలని, కట్టకపోతే తాము కుళాయి కనెక్షన్ కట్ చేస్తామని’ అతను బెదిరింపులకు పాల్పడ్డారు. నగరంలో ఇలా ఒక్క వ్యక్తినే కాదు చెత్తపన్ను కట్టని వారందరినీ ఏదో ఒక విధంగా కార్పొరేషన్ సిబ్బంది బెదిరిస్తూనే ఉన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటికీ నెలకు రూ.60 చొప్పున చెత్త పన్ను వసూలు చేస్తున్నారు. దీనిపై మొదటి నుంచి ప్రజలు, ప్రజాసంఘాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతూనే ఉంది. సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ ముట్టడి కూడా చేపట్టారు. అయినా కార్పొరేషన్ అధికారులు పన్ను వసూలు విషయంలో వెనక్కు తగ్గడం లేదు. ఎలాగైనా చెత్త పన్ను వసూలు చేయాలని బెదిరింపు మార్గాన్ని కార్పొరేషన్ సిబ్బంది ఎంచుకున్నారు. చెత్త పన్ను కట్టకపోతే పింఛన్ రాదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవనీ, కుళాయి కనెక్షన్ కట్ చేస్తాం అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. చెత్త పన్ను కట్టలేదని ఓ దుకాణ సముదాయం ముందు గతంలో మున్సిపల్ సిబ్బంది చెత్తను వేశారు. అలాగే నంద్యాల విసి కాలనీలో నివసిస్తున్న దంపతులకు విడివిడిగా చెత్త పన్ను విధిస్తూ నోటీసులు ఇచ్చారు. భర్త పేరిట రూ.120, భార్య పేరిట రూ.60 కట్టాలని అందులో పేర్కొన్నారు. చెత్త పన్ను కట్టకపోతే పెన్షన్ నుంచి మినహాయించుకుని ఇస్తామని చెబుతున్నారని, ఇలా చేయడం వల్ల మాకు మందులకు ఆర్థికంగా ఇబ్బంది అవుతుందని కర్నూలులోని బంగారుపేట చెందిన మాధవీలత ఆవేదన వ్యక్తం చేశారు. ‘కార్పొరేషన్ పరిధిలో చాలా మంది చెత్త పన్ను చెల్లించడం లేదు. ఒకసారి కడితే అలవాటు పడతారని, ఒకరిని చూసి మరొకరు పన్ను కడతారని సిబ్బంది అలా చెబుతున్నారని’ కర్నూలు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రమాదేవి చెప్పడం కొసమెరుపు.కూలీ చేసి బతికేటోళ్లం. రెక్కాడితే గానీ డొక్కాడకుంది. నెలకు రూ.60 చెత్త పన్ను కట్టాలని అంటున్నారు. మేం కట్టలేం. వలంటీర్లు వచ్చి చెత్త పన్ను కట్టాల్సిందే, లేకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రావని చెబుతున్నారు. ప్రభుత్వం ఓ పక్క సంక్షేమ పథకాలు అందిస్తూనే మళ్లీ మా ద్వారా పన్నులు వసూలు చేయడం సరికాదు.

## విజ్డమ్ స్కూల్ కరస్పాండెంట్ పై చర్యలు తీసుకోండి



బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో విజ్డమ్ స్కూల్లో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు విద్యార్థి విద్యార్థినీలు గురవుచున్నారు .అమ్మాయిలకు అబ్బాయిలకు ఒకే చోట బాత్రూంలు నిర్వహించడం చాలా ఘోరంగా ఉన్నది. ఈ స్కూల్లో కేవలం ఐదు బాత్రూములు ఉండటం గమనహరం అలాగే రెండంతస్తుల బిల్డింగ్ లో ఫైర్ సేఫ్టీ లేకపోవడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. గతంలో ఒక విద్యార్థిని కరస్పాండెంట్ సలీం చితకబాది అజ్ఞాతంలో వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు ప్రశ్నిస్తారని .భయముతో సెటిల్మెంట్ చేసుకొని కాలం గడుపుతున్నాడు. ఫీజుల విషయానికొస్తే పట్టణ స్థాయిలో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం వారి దృష్టికి రాగా. వారు వెంటనే స్థానిక నందికొట్కూరు (ఎంఈవో) పైనిషా బేగంకి (పి.డి.ఎస్ .యు )నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రిస్వామి, వినతి పత్రం అందజేశారు. విజ్డమ్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని వారు అన్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

# అడుగడుగునా విశేష స్పందన



**జగన్ ప్రభుత్వం తో విసిగిపోయాము**

**ఇదేం కర్మ మన రాష్ట్రానికి లో టిడిపి నాయకులు ధ్వజం**

కౌతాళం : వైసీపీ పాలనతో రాష్ట్రం అధోగతి పాలైందని వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలుగుదేశం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దివాకరరెడ్డి పేర్కొన్నారు గురువారం ఏరిగేరి, బాపురం, దమ్ముల దీన్నే అగసాల దీన్నే గ్రామంలోన ఇదే మీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను వైయస్ జగన్ పూర్తిగా మోసగించారని అన్నారు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేయడంతో రాష్ట్ర భివృద్ధి ఆగిపోయిందని అలాగే మాటలు తప్ప చేతలు లేవని ఘాటుగా విమర్శించారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం తప్పక గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఆయన వెంట తెలుగుదేశం నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప, రాష్ట్ర రైతు సంఘము కార్యదర్శి ఆడివప్ప గౌడ్ జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షుడు వెంకట పతి రాజు,మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి తిరుమల రెడ్డి,మంజు, డా రాజనందు మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలీసు ఉద్యోగాల వయో పరిమితి పెంచాలి

**ప్రిలిమ్స్ పరీక్ష సమయాన్ని 44 నుంచి 90 రోజులకు పెంచాలి.**

కడప రూరల్ డిసెంబర్ 22(2018 తర్వాత పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేశారని 4 సంవత్సరాలుగా నిరుద్యోగ యువత వివిధ కోచింగ్ సెంటర్లలో వేలాది రూపాయలు ఫీజులు కడుతూ కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగ అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ నీరు కరిచే విధంగా ఉందని కేవలం 6511 ఉద్యోగాలకు దాదాపు 8 లక్షల పైగా నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని ఈ నోటిఫికేషన్ లో వయోపరిమితి 27 సంవత్సరాలుగా ప్రకటించడం సరికాదన్నారు. వేలాదిమంది యువత వయస్సు పెరిగిపోయి ప్రభుత్వ ఉద్యోగ అర్హత కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రభుత్వ స్పందించి 32 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాలు తమిళనాడులో రెండు సంవత్సరాలు వయోపరిమితి పెంచారని నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వయోపరిమితి విషయంలో పునరాలోచన చేసి ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాలలో వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచాలని పోలీస్ ప్రిలిమ్స్ పరీక్షల కాలవ్యవధి 90 రోజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్రబాబు,పి.డి.ఎస్.యు నాయకులు గౌస్, శ్రీనివాసులు రెడ్డి, రెహమాన్, ఆతిఫ్,గణపతి తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరుపుకున్న గణిత దినోత్సవపు వేడుకలు...



నంద్యాల డిసెంబర్ 22 )నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో డిసెంబర్ 22 /12/2022 వ తేదీన ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావుస్ కళాశాల అధినేత శ్రీ అప్పారావు సార్ గారు మరియు రావుస్ కళాశాల ప్రిన్సిపల్ అయినటువంటి శ్రీ సుంకయ్య గారు మ్యాథమెటిక్స్ హెచ్. ఓ .డి.శ్రీ రఘురాం సార్ హాజరయ్యారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు అప్పారావు సార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అతి సామాన్య కుటుంబంలో జన్మించి అతి చిన్న వయసులోనే 32 సంవత్సరాల లోని గణిత శాస్త్రవేత్తగా ప్రఖ్యాతిని పొందారు ఆయన మరి కొంతకాలం జీవించి ఉంటే మన భారతదేశాన్ని ఉన్నత స్థానంలోనికి తీసుకుని వెళ్ళగలిగే వారని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం. జి. వి. రవీంద్రనాథ్ సార్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మేడం మాట్లాడుతూ ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ మైసూర్ రాష్ట్రంలో 1887 డిసెంబర్ 22వ తేదీన జన్మించారు. ఈయన జన్మదిన సందర్భంగా నేడు ఈ జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటున్నాము. అతను స్వచ్ఛమైన గణితంలో దాదాపు అధికారిక శిక్షణ లేకపోయినా అతను గణిత విశ్లేషణకు గణనీయమైన కృషి చేశారు గణిత సమస్యలను పరిష్కరించారు. నాకు ఒక సమీకరణం భగవంతుని ఆలోచనను వ్యక్తపరుస్తూనే తప్ప అర్థం కాదు అని అనేవారు 2012లో భారతీయ స్టాంపులో శ్రీనివాస రామానుజన్ ఉన్నారు. 2017 లో ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరులోని కుప్పంలో రామానుజన్ మఠం పార్కును ప్రారంభించారు. అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గణితమునకు సంబంధించిన అనేక ఆక్టివిటీలను, ప్రాజెక్టులను చేసి విచ్చేసిన అతిథులకు మరియు తల్లిదండ్రులకు చక్కగా వారి వారి ప్రాజెక్టులను గురించి వివరించి వారి ప్రతిభను తెలియజేసుకున్నారు ముఖ్య అతిథులు మరియు తల్లిదండ్రులు పాఠశాల చిన్నారుల ప్రతిభను అభినందించారు.

## డాక్టర్ వైయస్ ఆర్ యూనివర్సిటీలో శ్రీనివాస రామానుజన్ కు ఘన నివాళి

కడప కల్చరల్ డిసెంబర్ 22శ్రీనివాస రామానుజన్ 135 వ జయంతి సందర్భంగా డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో గురువారం గణిత దినోత్సవాన్ని నిర్వహించా రు.శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ప్రపంచం గర్వించ దగ్గ మేధావి అని,15 ఏళ్ళ వయస్సు లోనే పెద్ద ప్రొఫెసర్లకే సాధ్యంకాని ఆల్జీబ్రా, అనలైటికల్ జామెట్రి సిద్ధాంతాలను ఎలాంటి పుస్తకాలు లేకుండా కనుగొన్నారని గుర్తు చేశారు.20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరని, గణిత శాస్త్రంలో ఆర్యభట్ట, భాస్కరాచార్యులు తర్వాత మన దేశానికి అంతటి పేరుప్రఖ్యాతలు తెచ్చిన గొప్ప మేధావి అని అన్నారు. రామానుజన్ ను స్మరించుకుని ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవడం మన బాధ్యతని ఆయన చేసిన సేవలను కొనియాడారు.అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించారని తెలియజేశారు. రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలంలోనే గణితంలో భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత శ్రీనివాసరామానుజన్ అన్నారు.కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చు అనడానికి రామానుజన్ జీవితమే నిదర్శనం అన్నారు. తొలి దశలో ఆశించిన ఫలితాలు రాకున్నా విద్యార్థులు నిరుత్సాహం చెందకుండా ముందుకు సాగితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు,పాల్గొన్నారు.



# బద్వేలు అసెంబ్లీ స్థానాన్ని గెలిచి చంద్రబాబు లోకేష్ లకు కానుకగా ఇస్తాం

**బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం బలంగా ఉంది**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొంకుల రాంబాబు**



బద్వేలు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు స్థానాన్ని గెలిచి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు కానుకగా ఇస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొంకులరాంబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈసారి బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని ఆయన పూర్తి నమ్మకాన్ని కనపరిచారు. 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి ఖాయం. వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారు. ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు . గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని ఆయన తెలిపారు వైకాపా మూడు సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలనుముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు రాంబాబు ఆరోపించారు. సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి. తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని ఆయన ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు. నిరుద్యోగులకు బృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని చెప్పారు కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత మూడేళ్లలో ఏ ఒక్కరికి ఈ పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు. పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని అరోపించారు. తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఉదాహరించారు నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు రాంబాబు ఆరోపించారు. సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు ఆయన ఆరోపించారు. క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉ ందని పేర్కొన్నారు. అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు. బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఓటర్లలో దాదాపు 70 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఒక విధంగా చూసుకుంటే బద్వేల్ పట్టణం మొదటినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. కొన్ని తప్పిదాల వల్ల ఓటర్లు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉన్నప్పటికీ అటు ఇటు వెళ్లారు.

# మాలల హక్కులకై పోరాడిన నేతకు ఘన నివాళులు



**ఘనంగా పివి రావు 17వ వర్ధంతి**

**మాల మహానాడు టౌన్ అధ్యక్షుడు వనముల నాగన్న**

నందికొట్కూరు డిసెంబర్ 22 నందికొట్కూరు పట్టణంలోని మాల మహానాడు కార్యాలయం నందు గురువారంమాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పీవీ రావ్ 17 వ వర్ధంతి మాల మహానాడు టౌన్ అధ్యక్షులు వనముల నాగన్న అధ్యక్షతన జరిగిన వర్ధంతి సమావేశానికి సమావేశంలో ముఖ్య అతిదిగా తాలూకా అధ్యక్షులు పబ్బతి శివ హాజరై పీవీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ మాట్లాడుతూ 1997 లో అప్పటి ప్రభుత్వం మాల మహానాడునువర్గీకరణ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడి, ప్రతి దళిత వాడలు తిరిగి చైతన్య పరిచి వర్గీకరణను అడ్డుకొని,2004 లో సుప్రీంకోర్టులో దానికి వ్యతిరేకంగా తీర్పు రావడం జరిగింది. అలా ఢిల్లీ లో ఉండగా 2005 డిసెంబర్ 22 న గుండెపోటుతో మరణించారు. అలాంటి నాయకుని మనం జ్ఞాపకం చేసుకోవం ఎంతైనా అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంకు , సీనియర్ నాయకులు నాగేంద్ర, ,, నడిపన్న ,శ్రీను,శేకర్, విజయ్ కుమార్, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో కలిసి పోటీ చేసే పార్టీలతో ముస్లిం ప్రజా సంఘాలు పనిచేయ దానికి సిద్ధంగా లేరు..

**అన్ని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎంబి యూనుస్..**

నంద్యాల జిల్లా ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యాలయంలో...బిజెపితో కలిసి పోటీ చేసే పార్టీలతో ముస్లిం ప్రజా సంఘాలు పనిచేయునికి సిద్ధంగా లేరు అన్ని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం.డి యూనుస్ అన్నారు.మన రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసిన బిజెపి రాష్ట్రాల హక్కులను ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థను భంగం కలగజేస్తూ అనేక ముస్లిం ప్రజా సంఘ ల నాయకులపై కార్యకర్తలపై బిజెపి రాష్ట్రాల్లో కేసులు పెట్టడం దాడులు చేయడము చంపడం జరుగుతుందిత్రిపురాల్లో సిపిఎం కార్యకర్తలు చంపడం అనేకమంది కార్యకర్తలు గాయపరచడం దాడి చేయడం జరిగింది అలాగే ముస్లింలు నివసించే ప్రాంతాల్లో ఢిల్లీ ఉత్తరప్రదేశ్ కర్ణాటక రాష్ట్రంలో మరియు గుజరాత్లో మారణ హోమ్ సృష్టించి మతోన్మాదాన్ని పెంచి వేసి ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని కారు చాకోగా కార్పొరేట్ సంస్థలైన ఆదానే అంబానీలకు అమ్మివేస్తూ నిరుద్యోగాన్ని దారిద్రం పెంచివేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ముస్లిం హక్కుల పోరాట సమితి పోరాడుతుంది అంతర్జాతీయంగా కూడా ఆయిల్ ధరలు తగ్గిన పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి వేసి వంట గ్యాస్ రేట్లను పెంచి నిత్యవసర వస్తువుల ధరలు రసాయనక ఎరువుల ధరలు పెంచివేసి ప్రజల జోకులు కొడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడుదల బొజ్జల్నింపుతుందని అటువంటి బిజెపితో కలిసే పార్టీలతో కలిసి ముస్లిం ప్రజా సంఘాలు ముస్లిం రాజకీయ పార్టీలు చేయమని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం డి యూనుస్ తెలియజేశారు దేశంలో విభిన్న మతాలు విభిన్న సంస్కృతులు, భాషలు ఉన్నటువంటి భారతదేశంలోఉమ్మడి పారస్కృతిని మరియు సిఏఏ చట్టాలను తీసుకుని వచ్చి ముస్లిం మైనార్టీలను రెండో జాతీయ పౌరులుగా గుర్తించాలని ఆలోచన చేయడం అలాగే దేశవ్యాప్తంగా హిందీ భాషను అధికార భాషగా ప్రవేశపెట్టి హిందీ వచ్చిన వారిని మాత్రమే విద్య ఉద్యోగాల్లో అర్హతలు అని చెప్పి వారికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వడం రాని వారిని రెండో జాతి పౌరులుగా గుర్తిస్తామని చెప్పడం ఈ విధానాలకు వ్యతిరేకంగా కేంద్రం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక ఉద్యోగ యువజన విద్యార్థి వ్యతిరేక విధానాలకు అందరం సమిష్టిగా పోరాటం చేయాల్సిందే.

### పట్టు చీరపై 13 భారతీయ భాషల్లో 'జై శ్రీరామ్'..రామాయణ ఘట్టాలు

పుట్టపర్తి డిసెంబర్ 22ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తి శ్రీ సత్య సాయి జిల్లా లోని ధర్మవరానికి చెందిన జురాజు నాగరాజు అనే నేతన్న 60 మీటర్ల పట్టు చీరపై 13 భారతీయ భాషల్లో ఏకంగా 32, 200 సార్లు 'జై శ్రీరామ్' అనే నామాన్ని డిజైన్ చేస్తు ఆ పట్టు వస్త్రంపై రామాయణ ఘట్టాలను సైతం డిజైన్ చేసి అద్భుతమైన కళా ఖండాన్ని ఆవిష్కరించాడు. నాగరాజు రూపొందించిన ఈ ప్రత్యేకమైన పట్టు వస్త్ర చీరని 'రామ కోటి వస్త్రం' గా పిలుస్తున్నట్లు వివరించారు.

# కనెక్ట్ సినిమాకు నిడివి గండం

**కేవలం 90 నిముషాల కారణంగా విడుదలపై సందిగ్ధం**

లేడీ సూపర్ స్టార్ నయనతార గత కొంత కాలంగా కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాకే ప్రాధాన్యతనిస్తూ వస్తోంది. సరికొత్త కథ కథనాలతో రూపొందుతున్న సినిమాల్లో నటిస్తూ తనదైన ప్రత్యేకతని చాటుకుంటోంది. నటించిన లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ 'కనెక్ట్'. అశ్విన్ శరవణన్ ఈ మూవీకి దర్శకత్వం వహించాడు. రౌడీ పిక్చర్స్ బ్యానర్ పై నయనతార భర్త దర్శకుడు విఘ్నేష్ శివన్ ఈ హారర్ థ్రిల్లర్ ని నిర్మించాడు. బాలీవుడ్ ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనుపమ్ ఖేర్ సత్యరాజ్ వినయ్ రాయ్ హనీయా నఫీజ్ కీలక పాత్రల్లో నటించారు.ఈనెల 22న ఈ మూవీని తమిళ తెలుగు భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. హాలీవుడ్ సినిమాల ఫార్మాట్ లో ఈ మూవీ నిడివిని కేవలం 90 నిమిషాలకు కుదించారు.అంతే కాకుండా నిడివి తగ్గడంతో సినిమాకు ఇంటర్వెల్ లేకుండా కంటిన్యూగా ఎండ్ వరకు ప్రదర్శించబోతున్నారు. ఇదే ఇప్పుడు నయనతార సినిమాకు పెద్ద ఇబ్బందికరంగా మారినట్టుగా తెలుస్తోంది. హాలీవుడ్ సినిమాలు 3 గంటలకు నిడివికి పైనే వుంటున్న ఈ రోజుల్లో నయన సినిమా కేవలం గంటా 30 నిమిషాలే వుండటం గమనార్హం.ఇదే ఇప్పుడు తమిళనాట ఈ మూవీకి పెద్ద ఇబ్బందికరంగా మారినట్టుగా తెలుస్తోంది. నిడివి కారణంగా అసలు విరామమే లేకుండా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీకి ఎగ్జిబిటర్లు సపాక్ ఇచ్చినట్టుగా చెబుతున్నారు. తమిళనాడులోని థియేటర్ల యజమానులు ఈ మూవీని ప్రదర్శించడానికి ముందుకు రాకపోవడం పలువురిని షాక్ కు గురిచేస్తోంది. తమిళనాట లేడీ సూపర్ స్టార్ అనిపించుకుంటున్న నయనతార సినిమాకు ఇలాంటి పరిస్థితి ఏంటని అంతా అవాక్కవుతున్నారు.ప్రతీ సినిమాకు ఇంటర్వెల్ వుంటేనే థియేటర్ సిబ్బందికి ఎంతో కొంత ఆదాయం వుంటుంది. ఇంటర్వెల్ సమయంలో అమ్మే కూల్ డ్రింక్స్ చిరు తిళ్లకు ఈ సినిమా గండి కొట్టేలా వుందని పలువురు థియేర్స్ ఓనర్స్ చిత్ర బృందానికి తెలిపినట్టుగా చెబుతున్నారు. ఈ విషయంలో పునరాలోచించుకుని ఇంటర్వెల్ వుండేలా ఎ÷-లాన్ చేయాలని మేకర్స్ తో చర్చిస్తున్నారట. ఇదిలా వుంటే తెలుగులో ఈ మూవీకి పెద్దగా బజ్ లేకపోయినా థియేటర్ల నుంచి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు.ఈ నేపథ్యంలో ఈ మూవీతో పాటు డిసెంబర్ 23న రవితేజ 'ధమాకా' రిలీజ్ అవుతోంది. ఈ మూవీకి భారీ స్థాయిలో బజ్ క్రియేట్ అయింది. ఇక విశాల్ నటించిన 'లాఠీ'కి కూడా తమిళ తెలుగు భాషల్లో మంచి బజ్ వుంది. అలాగే హీరో నిఖిల్ తో గీతా ఆర్ట్స్ 2 సుకుమార్ వైట్రింగ్స్ నిర్మిస్తున్న '18 పేజెస్' మూవీకి కూడా భారీ క్రేజ్ వుంది. ఈ మూవీ డిసెంబర్ 23న రిలీజ్ కాబోతోంది. అయితే నయనతార 'కనెక్ట్' సినిమాకు థియేటర్స్ లేవు.. బజ్ అంతగా లేకపోవడం గమనార్హం.

# నేరుగా తెలుగు సినిమాలు చేస్తున్న ధనుష్




తమిళ హీరోలు ఇటీవల టాలీవుడ్‌లో మార్కెట్ పెంచుకోవడంపై ఫోకస్ పెట్టారు. తెలుగులో స్ట్రెయిట్ సినిమాలు చేస్తుండడంతో పాటు ఇక్కడి దర్శకులతో వరుస సినిమాలు చేస్తున్నారు. ఈ వరుసలో అందరికంటే ముందున్నాడు ధనుష్. ప్రస్తుతం వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో 'సార్' అనే సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ మూవీ ఫిబ్రవరిలో రిలీజ్ కానుంది. ఇది విడుదల కాకముందే శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో మరో బైలింగ్వల్ మూవీ స్టార్ట్ చేశాడు. త్వరలో షూటింగ్ మొదలవనుంది. ఇక తాజాగా మరో తెలుగు డైరెక్టర్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రభాస్‌తో 'రాధేశ్యామ్' లాంటి ప్యాన్ ఇండియా మూవీ తీసిన రాధాకృష్ణ కుమార్.. ఇటీవల ధనుష్‌ను కలిసి ఓ స్టోరీ వినిపించాడట. కథ నచ్చడంతో అతనితో సినిమా చేసేందుకు ధనుష్ ఓకే చెప్పారని టాక్. మరి ఇందులో నిజానిజాలేంటో తెలియాల్సి ఉంది. మరోవైపు తమిళంలో 'కెప్టెన్ మిల్లర్' అనే చిత్రంలో నటిస్తున్నాడు ధనుష్. 1930 బ్యాక్‌డ్రాప్ పీరియాడిక్ డ్రామా ఇది. ప్రియాంక మోహన్, నివేదిత సతీష్ హీరోయిన్స్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో తెలుగు హీరో సందీప్ కిషన్‌తో పాటు కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# చుట్టూ గోపికల మధ్య డాన్ బావ బాల కిషోరుడు

నందమూరి బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా 'వీర సింహారెడ్డి'. చాలా ఏళ్ల తరువాత బాలయ్య నటిస్తున్న సీమ నేపథ్యంలో సాగే ఫ్యాక్షన్ మూవీ ఇది. గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ వారు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీలో బాలయ్యకు జోడీగా క్రేజీ హీరోయిన్ శృతిహాసన్ నటిస్తోఎంది. ఇతర కీలక పాత్రల్లో మలయాళ నటి హనీరోజ్ వరలక్ష్మి శరత్ కుమార్ లాల్ రవిశంకర్ నటిస్తున్నారు.కీలకమైన విలన్ పాత్రలో కన్నడ నటుడు 'దునియా' విజయ్ నటిస్తున్నాడు. 2023 సంక్రాంతికి అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని మైత్రీ వారు రిలీజ్ చేయబోతున్నారు. జనవరి 12న విడుదల కానుంది. టీజర్ నుంచి ఈ మూవీపై మాసీవ్ హైప్ క్రియేట్ అవుతూ వస్తోంది. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో బాలయ్య కనిపిస్తున్న తీరు పలికిన డైలాగ్ లు మాస్ లో సినిమాకు మరింత హైప్ ని తీసుకొచ్చాయని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇదిలా వుంటే సంక్రాంతి రిలీజ్ కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృదం ప్రమోషన్స్ విషయంలో వేగం పెంచేసింది.ఇప్పటికే జై బాలయ్య సుగుణ సుందరి'.. అంటూ బ్యాక్ టు బ్యాక్ రెండు లిరికల్ వీడియోలని విడుదల చేసి సందడి మొదలు పెట్టింది. ఇప్పటికే 'సుగుణ సుందరి..' చార్టు బస్టర్స్ లో టాప్ లో నిలిచి నెట్టింట ట్రెండ్ అవుతోంది. అంతే కాకుండా ఈ మూవీ కోసం 'అఖండ'ని మించిన నేపథ్య సంగీతాన్ని తమన్ అందించినట్టుగా తెలుస్లోంది. ఇదిలా వుంటే డిసెంబర్ 24న ఈ మూవీ నుంచి ముచ్చటిగా మూడవ లిరికల్ వీడియోని చిత్ర బృందం విడుదల చేయబోతోంది.డిసెంబర్ 24న సాయంత్రం 3:19 నిమిషాలకు విడుదల కానున్న ఈ పాటకు సంబంధించిన ఓ పిక్ ని మేకర్స్ బుధవారం విడుదల చేశారు. చుట్టూ డ్యాన్సర్స్ మధ్య బ్లాక్ బ్లేజర్ గాగుల్స్ ధరించి డాన్ ల రాయల్ లుక్ లో కూర్చుని కనిపిస్తూ గోపికలతో ఆడుకుంటున్న బాలకిషోరుడిగా బాలయ్య కనిపిస్తున్నారు. స్టిల్ లోనే బాలయ్య ఈ రేంజ్ లో రచ్చ చేస్తే 24న విడుదల కానున్న ఈ పాటలో చుట్టూ గోపికల్లాంటి అమ్మాయిలతో మరెంత రచ్చ చేశాడో తెలియాలంటూ ఈ సాంగ్ విడుదలయ్యేంత వరకు వేచి చూడాల్సిందే. ఈ పాటతో న్యూఇయర్ పార్టీల్లో స్పీకర్స్ పగిలిపోవాలా...థియేటర్స్ లో మొత్తం మోత మోగిపోవాలా అని మేకర్స్ అంటున్నారు.




# 10 వికెట్లతో చెలరేగిన కుమార్ కార్తికేయ.. అదరగొట్టిన రజత్ పాటిదార్! ఆవేశ్ సైతం..



చండీఘఢ్‌తో మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ కెప్టెన్ కుమార్ కార్తికేయ అదరగొట్టాడు.ఏకంగా పది వికెట్లు కూల్చి జట్టుకు భారీ విజయం అందించాడు. కార్తికేయ అద్భుత ప్రదర్శనతో చండీఘఢ్‌పై మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్ మీద 125 పరుగుల తేడాతో గెలుపొందింది. కాగా రంజీ ట్రోఫీలో భాగంగా ఎలైట్ గ్రూప్ డిలో ఉన్న ఈ రెండు జట్ల మధ్య ఇండోర్ వేదికగా డిసెంబరు 20న టెస్టు మ్యాచ్ ఆరంభమైంది.ఈ క్రమంలో టాస్ గెలిచిన మధ్యప్రదేశ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ యశ్ దూబే(44) ఫర్వాలేదనిపించగా.. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రజత్ పాటిదార్ 88 పరుగులతో రాణించాడు. మిగతా వాళ్లలో అక్షత్ రఘువంశీ 77 పరుగులు సాధించాడు. ఈ నేపథ్యంలో 309 పరుగులకు మధ్యప్రదేశ్ ఆలౌట్ అయింది.విలవిల్లాడిన చండీఘఢ్ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన చండీఘఢ్‌కు మధ్యప్రదేశ్ బౌలర్లు? ఆది నుంచే చుక్కలు చూపించారు. ఓపెనర్ అర్‌స్లాన్ ఖాన్ 34 పరుగులు చేయగా.. మిగతా ఆటగాళ్ల స్కోర్లు వరుసగా 1, 0, 1, 0, 4, 0, 1, 11(నాటౌట్), 0, 0.చైనామన్ స్పిన్నర్ కుమార్ కార్తికేయ 6 వికెట్లు కూల్చగా.. సారాంశ్ జైన్, ఆవేశ్ ఖాన్ తలా ఒక వికెట్ తీయగా.. అనుభవ్ అగర్వాల్ రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇలా బౌలర్లు చెలరేగడంతో చండీఘఢ్ బ్యాటింగ్ ఆర్డర్ పేక మేడలా కుప్ప?కూలింది. 57 పరుగులకే ఆలౌట్ అయింది.ఈ క్రమంలో భారీ ఆధిక్యంలో ఉన్న మధ్యప్రదేశ్.. చండీఘఢ్‌ను ఫాలో ఆన్ ఆడించగా 127 పరుగులకే కథ ముగిసిపోయింది. ఈసారి సారాంశ్ జైన్ 5 వికెట్లు పడగొట్టగా.. కుమార్ కార్తికేయ 4 వికెట్లు తీశాడు. ఆవేశ్‌కు ఒక వికెట్ దక్కింది. రెండు రోజుల్లోనే ముగిసిన ఈ టెస్టులో 10 వికెట్లతో చెలరేగిన కుమార్ కార్తికేయ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

### సెంచరీతో మెరిసిన సాయి సుదర్శన్.. వాషింగ్టన్ సుందర్ మాత్రం!

కోయంబత్తూరు: రంజీ ట్రోఫీలో భాగంగా ఆంధ్రతో మ్యాచ్‌లో ఓపెనర్ సాయి సుదర్శన్ సెంచరీతో మెరిశాడు. 180 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 113 పరుగులు చేశాడు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ బాబా అపరాజిత్ (88; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) కూడా మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. వీరిద్దరి అద్భుత ఇన్నింగ్స్ కారణంగా పటిష్ట స్థితిలో నిలిచింది.గురువారం నాటి మూడో రోజు ఆట ఫస్ట్ సెషన్ సమయానికి 6 వికెట్లు కోల్పోయిన తమిళనాడు.. 336 పరుగులు చేసింది. ఆంధ్ర జట్టు కంటే 39 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. కాగా రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో భాగంగా తమిళనాడు- ఆంధ్ర జట్ల మధ్య డిసెంబరు 20న టెస్టు ఆరంభమైంది.ఈ క్రమంలో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్ర.. 297 పరుగుల వద్ద తమ తొలి ఇన్నింగ్స్ ముగించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190